COMMUNIST PARTY OF INDIA (MARXIST)
ANDHRA PRADESH COMMITTEE
H.No. 27-28-12, CPI(M) State Committee Office
Yamalavari Street, Governor Pet, Vijayawada -2
☎ 0866 - 2577202, Fax: 0866 - 2577203
E-mail: cpimap@gmail.com

## సెప్టెంబర్ 15 నుండి 30 వరకు జరిగే ఆందోళలనకు సిపిఐ(యం) పిలుపు

**చార్టర్ ఆఫ్ డిమాండ్స్ :**

(1) యూనివర్సెల్ వ్యాక్సినేషన్ అమలు జరపడానికి వీలుగా వ్యాక్సినేషన్ వనరులున్నింటిని దేశీయంగానూ, విదేశాల నుండి ప్రొక్యూర్ చేసి తక్షణం అందరికీ ఉచిత వ్యాక్సినేషన్ అందించాలి. కోవిడ్‌తో మరణించినవారికి సముచితమైన నష్టపరిహారం అందించాలి. ప్రభుత్వ ఆధ్వర్యంలో వైద్య వ్యవస్థను విస్తృతపరచాలి.

(2) ఇన్‌కమ్ ట్యాక్స్ పరిధిలో లేని ప్రతి కుటుంబానికి నెలకు రూ.7,500లు అందించాలి.

(3) కేరళలో మాదిరిగా అవసరమైన అందరికీ నిత్యావసర వస్తువులతో రోజువారీ భత్యం అందించాలి.

(4) అధిక ధరలను అదుపు చేయడానికి పెట్రోలు ఉత్పత్తుల మీద కేంద్రం విధించిన ఎక్సైజ్ డ్యూటీలు, సర్‌ఛార్జీలు వెంటనే ఉపసంహరించుకోవాలి.

(5) రైతు వ్యతిరేక చట్టాలు రద్దు చేయాలి. రైతు ఖర్చులో 50% మిగులు ఉండేలా గిట్టుబాటు ధరలు అందించడానికి వీలుగా చట్టం తేవాలి.

(6) ప్రభుత్వ రంగ పరిశ్రమల ప్రయివేటీకరణ ఆపాలి. ఇప్పటికే చేసిన వాటిని ప్రభుత్వ రంగంలోకి పునరుద్దరించాలి.

(7) లేబర్ కోడ్ చట్ట సవరణలు రద్దు చేయాలి. సమ్మె హక్కు, వేతనాల సంప్రదింపుల హక్కు లాంటి కార్మిక హక్కుల్ని పునరుద్దరించాలి.

(8) యం.ఎస్.ఎన్.ఈ.ల మనుగడకు అప్పులిచ్చే దాని స్థానంలో ఆర్థిక ప్యాకేజీ ప్రకటించాలి.

(9) గ్రామీణ ఉపాధిహామీ పథకం 200 రోజులకు విస్తరింపజేయాలి. వేతనాలు రెట్టింపు చేయాలి.

(10) గ్రామీణ ఉపాధిహామీ పథకం లాంటి పథకాన్ని పట్టణాల్లో కూడా అమలు చేయాలి.

(11) ప్రభుత్వ రంగ పెట్టుబడులు పెంచి ఆర్థిక పునరుద్దరణకు చర్యలు చేపట్టాలి. మౌళిక సదుపాయాల నిర్మాణాలు చేపట్టడం ద్వారా ఉపాధి అవకాశాలు కలిగించాలి. ప్రభుత్వంలో ఖాళీగా ఉన్న పోస్టులు నింపాలి.

(12) వ్యాక్సినేషన్ అందించడంలో విద్యా రంగంలో ఉపాధ్యాయులు, సిబ్బంది, విద్యార్థులకు ప్రాధాన్యతనిచ్చి వెంటనే విద్యా సంస్థలు ప్రారంభించాలి.

(13) పెగాసెస్ మిలటరీ స్పైవేర్ వినియోగంపై సుప్రీం కోర్టు పర్యవేక్షణలో జ్యుడిషియల్ ఎంక్వయిరీ కమిటీ నియమించి వెంటనే వాస్తవాలు వెలుగులోకి తేవాలి.

(14) రాఫెల్ ఒప్పందాలపై ఉన్నత స్థాయి విచారణ చేపట్టాలి. ఇంతకు ముందు చేసుకున్న ఒప్పందాన్ని రద్దుచేసి కొత్త ఒప్పందాన్ని నివారించాలి.

(15) ఉపా చట్టం క్రింద, భీమాకొరెగావ్ కేసులోనూ, సిఎఎ వ్యతిరేక ఆందోళనల్లోనూ అరెస్టు చేయబడిన రాజకీయ ఖైదీలందరినీ వెంటనే విడుదల చేయాలి. దేశద్రోహ చట్టాలు, ఎన్ఎస్ఏ లాంటి సంస్థల్ని వినియోగించి పౌర హక్కుల్ని హరించే చర్యలకు స్వస్తి చెప్పాలి. ప్రాథమిక హక్కులకు భంగం కలిగించే అక్రమ ఆరోపణలతో అరెస్టు చేయబడిన మీడియా ప్రతినిధులను విడుదల చేయాలి. జమ్మూకాశ్మీర్‌లో రాజకీయ కారణాలతో అరెస్టు చేయబడిన వారందరికీ వెంటనే విడుదల చేయాలి.

= = = =